31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 05 నవంబర్ 2025


# చెరువులు, కుంటల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

**◆మత్స్యకారులకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలి**

**◆మంత్రి పొంగులేటికి లేఖ రాసిన మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** చెరువులు, కుంటలకు హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని, మత్స్యకారులకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంటల ఆక్రమణలు తొలగించేందుకు హైడ్రా ఏర్పాటు చేయడం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. జిల్లాల్లో చెరువులు, కుంటల పరిరక్షణకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ సమన్వయంతో నిర్ణీత కాల వ్యవధిలో చెరువులు, కుంటలు హద్దులు, బఫర్ జోన్లు నిర్ణయించి ఆక్రమణలకు గురి కాకుండా చూసి, భూగర్భ జలాలను వృద్ధి చేయడంతో పాటు వైజాంగానికి సాగునీటిని అందుతుందని, వీటిపై ఆధారపడే మత్స్యకారులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు అందించాలని లేఖలో పేర్కొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

**◆విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**◆ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన**

**◆జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట నవంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్ పి మహేష్ బి గితే ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను ఎస్ఐ రాహుల్ రెడ్డినీ అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన

2లో

# ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా హైదరాబాద్

**◆రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్"**

**◆డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 4 :** హైదరాబాద్ ను గ్లోబల్‌లి ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గాతీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శ నమన్నారు. ప్రపంచం లోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్న ట్లుగా వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుంద న్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/ సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

# ఘనంగా ముందస్తు కార్తిక పౌర్ణమి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని మరియు సకల శు భాలకు గొప్ప మాసమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించినటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దీపాలను వెలిగించి శివుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో అనేక పూజలను, వ్రతాలను నిర్వహిస్తారని వీటివలన పాపాల నుండి విముక్తి పొందడమే కాకుండా అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా వేదాల ద్వారా మనకు తెలుస్తుంది అని ఇప్పటికీ ఈ ఆచారాన్ని చాలా ప్రదేశాలలో పాటిసు _న్నారని వారు చెప్పారు.ఈ మాసంలో ప్రతి దినం చాలా పవిత్ర మైనదని ప్రతిరోజు కార్తీక పురాణాన్ని చాలా ప్రాంతాల్లో పఠించడం జరుగుతుందని ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగడం చాలా గొప్ప విషయమని కొనియాడారు .ప్రధానంగా ఈ మాసంలో దీపారాధన చేస్తారని దీపారాధన చేయడం వలన సకల శుభాలతో పాటు అనుకున్నటు వంటి కార్యాలు విజయవంతమవు తాయని వారు చెప్పారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింప చేసాయి ప్రాంగణాన్ని చక్కగా వివిధ రకాల పూలతో అలంకరించి పండుగ శోభను రెట్టింపు చేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**◆కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 04 :** ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటిం చాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్‌అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని..గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాల న్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడారు...ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు.ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో

2లో

## భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-ధర్మపురి సీఐ రాంనర్సింహా రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి గోదావరి నదిలో స్నానం ఆచరించే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాంనర్సింహరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో లోతైన నీటిలోకి వెళ్లకండ ఉండాలని, మద్యం సేవించి నదిలోకి దిగకూడదని, చిన్నపిల్లలు, వృద్ధులు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే స్నానం చేయాలన్నారు. నదిలో స్నానం చేస్తున్నప్పుడు జారిపడే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని, విలువైన వస్తువులు (మొబైల్ ఫోన్లు, సగలు మొదలైనవి) తీసుకెళ్లవద్దని సూచించారు. ధర్మపురి పోలీసులు, రెవెన్యూ,నదీ భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లు గమనించిన వెంటనే సమీప పోలీసు సిబ్బందికి తెలియజేయాలని కోరారు. గోదావరి ఘాట్ల పరిసర ప్రాంతాల్లో పార్కింగ్, రోడ్డు రవాణా, క్యూలు తదితరాలపై సూచనలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 /112 కు సమాచారం ఇవ్వలని కోరారు. భక్తులందరూ శాంతి, భద్రతతో స్నానం ఆచరించగలిగేలా పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

## మాజీ మంత్రికి ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 4 :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు సత్యనారాయణరావు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే న్యాయవాది రవీందర్ రావు తదితరులున్నారు.

## బుడగ జంగాల కాలనీని అభివృద్ధి చేయాలి

**-హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం**

**-రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 4 :** బుడగ జంగాల కాలనీ అభివృద్ధిపై దశాబ్దాలుగా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, 40 ఏళ్లుగా కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఆ తర్వాత మర్చిపోతున్నారని బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకొని కాలనీ సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వేణు మాట్లాడుతూ..కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,మిషన్ భగీరథ పైప్‌లైన్లు, వీధి లైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో మురికి నీరు నిలిచిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను స్థానిక నాయకులు, అధికారులు, కలెక్టర్ల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆయన ఆరోపించారు. నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, కాలనీలో తక్షణమే సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మున్సిపాలిటీకి మంజూరైన రూ.15 కోట్ల నిధుల నుండి తమ కాలనీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని అయన డిమాండ్ చేసారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు.అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు.కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు,వైద్య,విద్య,రెవెన్యూ,మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల తగ్గుముఖం - భద్రత పెంపుదలపై ప్రత్యేక దృష్టి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, పౌరుల భద్రతకు కట్టుబడి ఉన్నామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.గత మూడు సంవత్సరాల (2023, 2024, మరియు 2025 సెప్టెంబర్ వరకు) రోడ్డు ప్రమాదాల డేటాను విశ్లేషించి, రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు, అలాగే ప్రమాదాల నివారణకు ప్రజలు మరియు పోలీసులు చేపట్టవలసిన చర్యలను గురించి ఈ సందర్భంగా వివరించారు.

**రోడ్డు ప్రమాదాల విశ్లేషణ (2023 - 2025 సెప్టెంబర్ వరకు)**

**కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు మరియు ప్రమాదాల తీవ్రత ఈ విధంగా ఉన్నాయి:**

2023 సంవత్సరం కి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 673 కాగా వాటిలో మరణించిన వ్యక్తులు 215,తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 65 మంది.2024 సంవత్సరం కి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 774 కాగా,మరణించిన వ్యక్తులు 200, తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 27 మంది.2025 సంవత్సరంకి గాను నివేదించబడిన కేసుల సంఖ్య 621, మరణించిన వ్యక్తులు 158,తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 34 మంది.2024తో పోలిస్తే, 2025 సెప్టెంబర్ వరకు మొత్తం కేసుల సంఖ్య మరియు మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ, ప్రతి ప్రాణ నష్టం తీవ్రమైనదే. ముఖ్యంగా, రాష్ట్ర రహదారులు అనుకుని ఉన్న గ్రామాలు, గ్రామీణ డివిజన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా నమోదువుతున్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని సీపీ తెలిపారు.

**ప్రజల రక్షణకై పోలీసులు తీసుకుంటున్న చర్యలు**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, మరియు రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి కమిషనరేట్ వ్యాప్తంగా నిరంతరం పటిష్టమైన చర్యలను అమలు చేస్తున్నామన్నారు .ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ పటిష్టం: నిబంధనలు అతిక్రమించేవారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వేగ నియంత్రణ మరియు హెల్మెట్/సీట్‌బెల్ట్ ధరించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.బ్లాక్ స్పాట్స్ గుర్తింపు వాటి మెరుగుదల : తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ఆర్అండ్‌బి (R&B) అధికారులతో సమన్వయం చేసుకుని సైన్‌బోర్డులు,స్పీడ్ బ్రేకర్లు, మరియు తగిన రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు.అవగాహన కార్యక్రమాలు: పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రజా సమూహాల మరియు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.సాంకేతికత వినియోగం:ట్రాఫిక్‌ను పర్యవేక్షించడానికి మరియు ఉల్లంఘనలను గుర్తించడానికి సీసీ కెమెరాలు మరియు ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిస్టమ్స్ (ITS)ను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నామన్నారు.దీనిని ఉపయోగించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు పాటించవలసిన నియమాలు**

ప్రతి పౌరుడు రోడ్డు భద్రతలో భాగస్వామిగా ఉండాలని పోలీస్ కమిషనర్ గారు కోరారు. వాహనదారులు సామాజిక బాధ్యతతో విధిగా ఈ నియమాలను పాటించాలని కోరారు.వేగ పరిమితి పాటించండి : నిర్దేశించిన వేగానికి మించి వాహనం నడపవద్దు. అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తుంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం మరియు చట్టరీత్యా నేరం.ఇతరుల ప్రాణాలకు సైతం ప్రమాదకరమని గుర్తెరగాలన్నారు.హెల్మెట్/సీట్‌బెల్ట్ తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, ఇతర పనులపై దృష్టి మరల్చడం చేయకూడదని తెలిపారు.ట్రాఫిక్ లైట్లు, సైన్‌బోర్డులు మరియు రోడ్డు మార్కింగ్‌లను తప్పకుండా పాటించాలని తెలిపారు.రాత్రి సమయాల్లో తక్కువ వేగంతో, డిమ్ లైట్ ఉపయోగించి ప్రయాణించండి.పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి: “జీవితం అమూల్యమైనది. క్షణికావేశంలో లేదా నిర్లక్ష్యం వల్ల మీ జీవితాన్ని, ఇతరుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టవద్దు. నిబంధనలు పాటించడం కేవలం శిక్ష నుండి తప్పించుకోవడానికి కాదు, మీ మరియు మీ కుటుంబ సభ్యుల భద్రత కోసమే అని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.రోడ్డు భద్రతకు సంబంధించి ఏవైనా సలహాలు లేదా అత్యవసర పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ (డయల్ 100) ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి



**-జిల్లా వైద్య ఆరోగ్యాధికారిని రజిత**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని,టి బి వ్యాధి ప్రభల కుండా,సీజనల్ వ్యాధులు సోకకుండా ఆరోగ్య కార్యకర్తలు,సిబ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని రజిత తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల వైద్యాధికారిణి డాక్టర్ సారియా అంజూమ్ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిపేట 20మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు.టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొనుట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా.రజిత పిలుపు మేరకు,ముస్తాబాద్ పీపుల్స్ హాస్పిటల్ డా.శంకర్ 20మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు.ఇందులో ప్రతి నెల 600 రూపాయల విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డాక్టర్ సారియా అంజూమ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని రజిత మాట్లాడుతూ క్రమం తప్పకుండా గ్రామాలలో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, ప్రతి రోజు ఎన్ సి డి స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, సి హెచ్ ఓ బాలచందర్, టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టి ఎస్ టీబి నోడల్ పద్మ, పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో సత్సంబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలనీ సూచించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.

## నేడు రథోత్సవం

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట , నవంబర్ 4 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు జరగనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఉదయం పూట గరుడసేవ, రాత్రి స్వామివారి ఎదుర్కొల్లు, రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏట మాదిరిగా మూడు లడ్డుల వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. రథోత్సవం సందర్భంగా సిరిసిల్ల, జిల్లాతో పాటు కామారెడ్డి, సిద్దిపేట్ జిల్లాల నుండి అనేకమంది భక్తులు రథోత్సవంలో పాల్గొననున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-యామపుర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకో వాలని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి గిట్టుబాటు ధరలను పోందాలని జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. ఈసందర్భంగా వేములకుర్తి గ్రామంలో యామపుర్ సహకారసంఘ అధ్వర్యంలో వరిదాన్యం కోనుగోలు కేంద్రం ఎర్పాటు చేయగా ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు స్ధానిక నాయకులు రైతులతో కలిసి కోనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. రైతులు ఆర్ధిక ఎదగటం తోపాటు, వారు పండీచిన పంటను వారే నేరుగా విక్రయించు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు కేంద్రలను ఎర్పాటు చేసిందన్నారు.తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మెస పోకుండా ఎ గ్రేడ్ ధర 2320,బిగ్రెడ్ ధర 2300 క్వింటాలుకు పోందలన్నారు . ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, విండో డైరెక్టర్ లు గడ్డం శంకర్ రెడ్డి, దోనికెన రాజేష్, మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, నాయకులు పెంట లింబద్రి,అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,రావుల గణేష్,తరి రామనుజం,బోరిగాం మహేష్, దుంపెట మహేష్ ,రాధరపు ప్రకాష్, గోపు రాజేంధర్,నాయిని గంగాధర్ ,విండో సిఈఓ నేమురి మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

**-గోదావరిలో పుణ్య స్నానలు ,ఆలయాలలో భక్తుల పూజలు**

**-నేడు ఆడంబరాలు తులసి కళ్యాణాలు మార్కెట్‌లో దీపాలు,పూలకోసం సందండి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** శివయ్య కి నచ్చిన మాబలలో ప్రత్యేక మైన మాసం కార్తికమాసం భక్తులు ఈ మాసంలో నెల రోజులపాటు ఉపవాసం ఉండి ఉదయం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇళ్లలో దీపాలను వెలిగించి శివయ్యను ఆరాధిస్తారు. ప్రతి సోమవారం గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, సమీపంలోని ఆలయాలలో పంచామృత అభిషేకాలు చేసి స్వామి వారి ఆలయంలో మహిళలు దంపతుల సమేతంగా దీపారాధన చేసి స్వామికీ పుజిస్తారు. కార్తీక పౌర్ణమి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు తులసి కళ్యాణం వ్రతాలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్కెట్లో ఇప్పటికే దీపాల కోసం పూల కోసం సందడి నెలకొంది. కాగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలకు భక్తులు సర్వం సిద్ధం చేసుకున్నారు.కార్తీక మాసం చాలా విశేషమైనది. నెల రోజులు పాటు శివుని ప్రత్యేకించి ఆరాధిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున 365 వత్తులు వెలిగించుకుంటే చాలా మంచి జరుగుతుంది.

**కార్తీక మాసానికి ఉన్న ప్రత్యేకత ఇంత అంతా కాదు....**

కార్తీక మాసం చాలా విశేషమైనది. నెల రోజులుపాటు శివుని ప్రత్యేకించి ఆరాధిస్తారు. శివాలయాల్లో అభిషేకాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలు జరుపుతారు. నదీ స్నానానికి కూడా ఎంతో విశిష్టత ఉంటుంది.అలాగే కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి కూడా చాలా విశేష మైనది. కార్తీక పౌర్ణమి నాడు 365 వత్తులు వెలిగిస్తారు. ఈ సంవత్సరం కార్తీక మాసం ఎప్పుడు వచ్చిందో, కార్తీక మాసంలో ఏం చేస్తే ఎలాంటి ఫలితం కలుగుతుందో, కార్తీక పౌర్ణమి రోజు ఏం చేయాలో వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**కార్తీక పౌర్ణమి ఎప్పుడు వచ్చింది?**

పంచాంగం ప్రకారం చూసినట్లయితే కార్తీక పౌర్ణమి తిథి నవంబర్ 4 రాత్రి 10:30కి మొదలై నవంబర్ 5 సాయంత్రం 6:48 వరకు ఉంటుంది. నవంబర్ 5న పౌర్ణమి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంది కాబట్టి పౌర్ణమిని ఆ రోజే జరుపుకోవాలి.చాలా మంది నదీ స్నానం చేసి,దీపారాధన చేసి పరమభక్తితో శివుడిని ఆరాధిస్తారు. పవిత్ర నదిలో ఆ రోజు స్నానం ఆచరించడం వలన ఎంతో పుణ్యం కలుగుతుంది,పాపాలన్నీ తొలగిపోతాయి.

**నదీ స్నానం ఏ సమయానికి చేయాలి?**

కార్తీక పౌర్ణమి నాడు నదీ స్నానం చేయాలనుకునేవారు నవంబర్ 5 ఉదయం 4:52 నుంచి ఉదయం 5:44 వరకు చేస్తే మంచిది.పూజ చేయడానికి ఉదయం 7:58 నుంచి ఉదయం 9 వరకు అనుకూలంగా ఉంటుంది. సాయంత్రం దీపారాధన చేయడానికి మంచి సమయం సాయంత్రం 5:15 నుంచి 7:05 వరకు.

**365 వత్తులు ప్రత్యేక ...**

కార్తీక పౌర్ణమి నాడు 365 వత్తులు వెలిగించుకుంటే చాలా మంచిది జరుగుతుంది. చాలా మంది ఆ రోజు ఉపవాసం ఉండి 365 వత్తులు వెలిగించుకుంటారు. 365 వత్తులు వెలిగించడం వలన ఏడాదిలో ఏ ఒక్క రోజు దీపం పెట్టకుండా వదిలేసిన రోజూ దీపారాధన చేసిన ఫలితం లభిస్తుంది అని నమ్ముతారు.దీపారాధన చేయని ఫలితం పోకుండా, భగవంతుని అనుగ్రహం కలుగుతుందని విశ్వసిస్తారు

**ఉసిరికాయల దీపారాధన...**

కార్తీక పౌర్ణమి నాడు చాలా మంది ఉసిరికాయలో కూడా దీపారాధన చేస్తారు. ఉసిరికాయలో ఆవు నెయ్యి వేసి సాయంత్రం దీపారాధన చేస్తారు. అలా చేయడం వలన సకల శుభాలు కలుగుతాయని,లక్ష్మీదేవి కూడా సంతోషిస్తుందని నమ్ముతారు. ఉసిరికాయ అంటే లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమని అంటారు. ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే కూడా కార్తీకమాసంలో విశేష ఫలితాన్ని పొందవచ్చు.

**365 వత్తులు ఎలా వెలిగించాలి?**

365 వత్తులు వెలిగించేటప్పుడు అగ్గిపుల్లతో వెలిగించకూడదు, కొవ్వొత్తితో అస్సలు వెలిగించకూడదు. ఈ వత్తులను వెలిగించేటప్పుడు అగరబత్తిని ఉపయోగిస్తే మంచిది. అలాగే ఇంటి యజమాని ఈ 365 వత్తులు వెలిగిస్తే అత్యుత్తమ ఫలితాలు లభిస్తాయి.365 వత్తులు వెలిగించిన తర్వాత అక్షింతలు వేసి “దామోదరం ఆవాహయామి” లేదా త్రయంబకం ఆవాహయామి అని చెప్పాలి.

**శివుడు కి అర్ఘ్యం కార్తీక పౌర్ణమి నారంబట్ల హరిప్రసాద్ శర్మ వేద అర్చకులు**

ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి నాడు కార్తీక పౌర్ణమిని జరుపుకుంటాము. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి నవంబర్ 5న వచ్చింది. ఆ రోజు పవిత్ర నదిలో స్నానం చేసి కొన్ని వస్తువులను దానం చేయడం వలన శుభఫలితాలను పొందవచ్చు.శివుని ఇష్టమైన మాసం కార్తిక మాసం , భక్తి శ్రద్ధలతో భక్తులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తులసి కళ్యాణం 365,1008 ఒత్తుల పిండితో తయారు చేసిన దిపాలలో, ఉసిరికాయ దీపాలు వెలిగిస్తారు. భక్తులు నెలరోజుల పాటు పూజలు చేస్తారు.

# బస్సు ప్రమాద మృతులకు కొవ్వొత్తుల నివాళి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె గ్రామంలో మాజీ ప్రజాప్ర తినిధులు పత్తిపాక వెంకటేష్, బోడకుంటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం జరిగిన చేవెల్ల బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందిన వారికి మంగళ వారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులు అర్పించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెల్ల తో పాటు 19 మంది ప్రాణాలు కోల్పోవడం తమ హృదయాల ను కలిచివేసిందని వారు పేర్కొన్నారు.ఇలాంటి సంఘటన లు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## రహదారికి మరమ్మతులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ – ఇబ్రహీంపట్నం గ్రామల మధ్య తారు రోడ్డు గుంతలు పడటం తో రహదారి పైన ఇప్పటికే రోడ్డు ప్రమాదం కు గుర్తైయ్యరు.పలుమార్లు ఆటోలు, ద్విచక్రవాహనదారులకు సైతం ప్రమాదలు జరిగాయి. ఎవరు రహదారి కీ మరమ్మతులు చేయిచకపోవటంతో మంగళవారం బొల్లవేయిన శంకర్ , జంగవిజయ్ దొంతుల తుక్కారం లు జెసిబి సయం తో ట్రాక్టర్‌ల ద్వారా మెరం తెచ్చి గుంతల్లు పుడ్చి మారమ్మత్తు చేశారు. ఈకార్యక్రమంలో దొంతులతుక్కారం,మామిడిసురేశ్ రెడ్డి,బొల్లవేయిన శంకర్,గుజ్జరిప్రకాష్,దోమకొండ రాజన్న,జంగవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనతోనే విద్యార్థుల మానసిక అభివృద్ధి

**-జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 4 :** శాస్త్రీయ ఆలోచనలతోనే విద్యార్థులు మానసిక అభివృద్ధి చెంది బాల శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు.మంగళవారం డిఇఓ కార్యాలయం లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ ఆలోచనలు కల్పించేది సైన్స్ ఒక్కటే అన్నారు. ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ఏర్పడి సైన్స్ పట్ల అభిరుచి పెరుగుతుంది అన్నారు. ఈ టాలెంట్ పరీక్షలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7 న, మండల స్థాయిలో నవంబర్ 21 న జిల్లాస్థాయిలో నవంబర్ 28 జరుగుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు తులసి ఆగమయ్య, బడే శ్రీనివాస్ ,దాసరాములు, రాంరెడ్డి, పులి రమేష్ కుమార్, గంగరాజు, బర్ల వంశీ, జానకిరామ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జీవో ఎంఎస్ నెంబర్ 25 తేదీ 12.08. 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని సిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలన్నారు.

# క్రీడలద్వారా యువత స్నేహభావం పెరుగుతుంది

**-యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భీంకర్ అఖీల్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (04) :** క్రిడలద్వారా యువత స్నెహభావం పెరుగుతుందని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భీంకర్ అఖీల్ అన్నారు. ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో మంగళవారం క్రికెట్ టోర్నీలో గెలుపోందిన జట్టులకు అఖిల్ కప్పులను అందచేశారు. ఈ సందర్భంగా యువత క్రిడలతో స్నేహ భావం పెరిగటం ,శారిరక దృడత్వం పెరుగుతుందన్నారు. ఈమేరకు 8 స్టార్స్ విలేజ్ క్రికెట్ లీగ్ సీజన్ 4 లో భాగంగా , మహమ్మద్ సికిందర్ , ఎర్ర ప్రవీణ్ ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో 7 టీమ్స్ పాల్గొన్నాయి, సంజవ్ సేన-తిమ్మపూర్,ఎస్ ఎం వై ఫౌడేషన్- బర్దిపూర్,పవన్ పవర్స్ - తిమ్మపూర్ వర్షకోండ వారియర్స్,రుద్ర రాకింగ్ రైడర్స్-ఎర్దండి,గోదుర్ వారి యర్స్,ఎస్ ఎస్ శివాజీ వేములకుర్తి లు గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఈ టోర్నీ లో ఈరోజు ఫైనల్ మ్యాచ్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో సంజవ్ సేన తిమ్మపూర్ ,వర్షకోండ వారియర్స్ మధ్య జరిగింది, ఇందులో తిమ్మాపూర్ టీం విజేతగా నిలిచింది, వర్షకొండ టీమ్ రన్నర్‌గా నిలిచింది. ఈ టోర్నీ కి ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ భీంకర్ అఖిల్ విన్నర్, రన్నర్ మరియు అన్ని రకాల కప్పులు బహుమతిగా స్పాన్సర్ చేశారు. మంగళవారం కప్పు లను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో విజయ్ సాగర్, ఉల్లెంగ సాయికుమార్, గౌతం , విలాస్, రత్నాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి కార్తీక స్నానాలు, దీపోత్సవంలో భక్తులు జర జాగ్రత్త



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 4 :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గోదావరి పుణ్య స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలు వదలడానికి గోదావరికి వెళ్లే భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పోలీస్ శాఖ సూచించింది. కార్తీక పౌర్ణమి బుధవారం జగిత్యాల జిల్లా కోటిలింగాలలో ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో గోదావరి రిజర్వాయర్ లో నీటిమట్టం నిండుకుండను తలపిస్తుండడంతో నీటి లోతు ప్రదేశానికి వెళ్లకుండా స్నానాలు ఆచరించాలని, నిర్వాహకులు నిర్దేశించిన ప్రదేశంలోనే కార్తీక దీపాలువెలిగించాలని కోరారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు ఈ సూచనలు పాటించాలన్నారు. మద్యం సేవించి నదిలోకి వెళ్ళవద్దని,చిన్నపిల్లలు, వృద్ధులు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే స్నానం చేయాలని,నదిలో స్నానం చేస్తున్నప్పుడు జారిపడే అవకాశం ఉండడం తో జాగ్రత్తగా ఉండాల ని,విలువైన వస్తువులు మొబైల్ ఫోన్‌లు, నగలు మొదలైనవి తీసుకెళ్లవద్దని,స్థానిక పోలీసుల,రెవెన్యూ, భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గోదావరి ఘాట్ల, పార్కింగ్, రోడ్డు రవాణా, క్యూలు తదితరాలపై సూచనలు పాటించండి. అను మానాస్పద వ్యక్తులు లేదా వస్తు వులు కనపడితే వెంటనే 100, 112 కు సమాచారం ఇవ్వాలని, భక్తులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణం లో గోదావరి పుణ్య స్నానాలతో పాటు కార్తీక దీపోత్సవ కార్యక్రమం జరుపుకోవాలని కోరుతున్నారు. కోటిలింగాల ఆలయ కార్యనిర్వాహక బృందం తగిన ఏర్పాట్లు చేయడం తోపాటు, ఎప్పటి కప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండేవిదంగా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## రైతుల సౌకర్యార్థమే

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేసిందని భీమారం పిఏసిఎస్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్ అన్నారు. మడంలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతి మండలంలో ప్రతి గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు తగిన తేమ శాతం ఉన్న, శుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు .దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయాలు జరపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారుల మాయలో పడకుండా నేరుగా కేంద్రాల్లోనే విక్రయం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త పెల్లి అజయ్, సొసైటీ సీఈవో, కవిత, రైతులు కట్ట శేఖర్య కాటేపల్లి మల్లా రెడ్డి, అల్లం గంగరాజం, గడ్డం కిష్టారెడ్డి, కటిపల్లి వేణు, పిడుగు ఎర్రన్న,కొంక గంగాధర్, ముదిగొండ మధు, సింగపూర్ సుల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి



**-యావర్ రోడ్డును విస్తరించాలని కమిషనర్‌కు వినతి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద పెట్రోల్ పంప్ ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోని, యావర్ రోడ్డును విస్తరించాలని కోరుతూ మంగళవారం బిజెపి నాయకులు కమీషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాగా ఏర్పడిన పట్టణంలో రోడ్డుల విస్తరణ కలగానే మిగులుతుందని, పట్టణంలోని యావర్ రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంతో వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే వారు ఇబ్బందులకు గురవుతున్నాయని, గతంలో కేవలం ప్రభుత్వ కార్యాలయాల వద్దనే రోడ్డును విస్తరించారని, ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రోడ్డు ఆక్రమణలను తొలగించి కొత్త బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోనాలని, యావర్ రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎసిఎస్ రాజు, సిపెల్లి రవీందర్, ఆరవ లక్ష్మి, శ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జగిత్యాల ఎంవిఐ షేక్ రియాజ్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలో ఎంంవిఐ షేక్ రియాజ్ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిగిన సమావేశంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, పత్రాలు సరిగ్గా లేని ఫిట్నెస్ లేని వాహనాలను రోడ్డుపై తిరగకుండా సీజ్ చేయాలని, ఓవర్ లోడ్ తో వాహనాలు తిరగడం వలన ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, ఎవరు కూడా ఓవర్ లోడుతో వాహనాలను నడపరాదన్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సులు ఫిట్నెస్, వాహన పత్రాలు కలిగి ఉండాలని లేనిపక్షంలో అనుమతించబోమన్నారు. వాహనాలను తనిఖీ చేసి పెండింగ్లో ఉన్న వాహనాల టాక్స్ కట్టించారు.

# నీటి మునిగిన వరి పంట



**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 4 :** ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు దాసరి మల్లేశం కౌలుకు మూడెకరాల భూమి తీసుకొని వరి పంట సాగు చేశాడు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ఎకరం పంట నీటి మునిగి నష్టపోయాడు. మంగళవారం రైతు దాసరి మల్లేశం మాట్లాడుతూ కౌలుకు తీసుకొని పంటను సాగు చేయగా, భారీవర్షాల కారణంగా పంట నీటి మునిగి తీవ్రంగా నష్టపోయాయని, అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందించాలని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

# ఉసరిక మొక్కల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఉసిరిక చెట్లను పంపిణీ చేశారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తిక దీపాలను ఉసిరిక చెట్టుకు వద్ద వెలిగించేందుకు వీలుగా ఉసిరిక చెట్లను పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ ద్యావల్ల కిరణ్,ఆలయ ధర్మకర్తలు నేడునూరి శ్రీధర్,రాపర్తి సాయికిరణ్,స్తంభంకాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 4 :** టి సాట్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాస రచనలో శ్రీ హర్షవర్ధన్, ఉపన్యాస పోటీలో సిద్దు సాయి రాజ్,క్విజ్ పోటీలలో మణికుమార్ గెలుపొంద గా వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్,రాజారాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల జనార్ధన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు**
**- ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు**




**కరీంనగర్ :** జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్‌లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక,నేపాల్,భూటాన్‌లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము గణేష్, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్, జీవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే కర్ర నీ స్టాండ్ ఏంటో ప్రకటించాలి

**-మీ ప్యానెల్ డైరెక్టర్లంతా కాంగ్రెస్‌లో ఉన్నారా.. లేదా..?**
**-డిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్ రెడ్డి**





**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, నవంబర్, 04 :** దమ్ముంటే అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానల్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా లేదా.. కాంగ్రెస్ పై మీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ రూరల్ మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మూల వెంకట రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కర్రతోపాటు డైరెక్టర్లంతా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మేమంతా కాంగ్రెస్కు చెందిన ప్యానల్ డైరెక్టర్లమని ప్రకటించాలని సవాల్ విసిరారు. మంగళవారం మూల వెంకట రవీందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అర్బన్ బ్యాంకు కర్ర రాజశేఖర్ డైరెక్టర్లతో కలిసి ఈరోజు కాంగ్రెస్‌పార్టీ వ్యవహా రాలు ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవడం అభినందనీయమని పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. కానీ చైర్మన్ కర్ర రాజశేఖర్ డైరెక్టర్లంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారమేనని ముందు ప్రకటించాలని రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకరు బిజెపి నేతలు వద్దకు వెళ్లి కర్ర రాజశేఖర్, డైరెక్టర్లు కలవడం ఏంటి అని ప్రశ్నించారు. అంటే బిజెపి బీఆర్ఎస్ పార్టీతో కర్ర రాజశేఖర్ ప్యానల్ అంటగాగి మ్యాచ్ ఫిక్సింగ్ పెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడడం దారుణమని మండిపడ్డారు. మేమే గొప్పవాళ్ళం మేమే విజయం సాధించామని విర్రవీగడం సరికాదని సూచించారు. రాజశేఖర్ నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రెస్ మీట్ నిర్వహించి మేమంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని చెప్పాలని సవాల్ విసిరారు. ఇలా ప్రకటించకపోతే మాత్రం బీఆర్ఎస్ బిజెపి వాళ్ళతో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ అయినట్లేనని భావించాల్సి వస్తుందని ఆరోపించారు. ఆరోపణలకు ఫుల్ స్టాప్ పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా లేదా చెప్పాలని రవీందర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు ఈ విషయంలో జోక్యం చేసుకొని కర్ర రాజశేఖర్ వైఖరిపై వివరణ తీసుకోవాలని కోరారు.

# ప్రైవేట్ కంప్లైంట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**-జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత**
**ఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 04 :** లో ప్రైవేట్ కంప్లైంట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్ ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,అధ్యక్షురాలు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ,రాజన్న సిరిసిల్ల శ్రీమతి.బి.పుష్పలత అన్నారు.మంగళ వారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయ వాదులతో స్పెషల్ లోక్‌అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్ధవంతంగా పరిష్కరించేందుకు,ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 04 :** వీణవంక మండలంలో ఘన్ముక్ల మోడల్ స్కూల్ విద్యార్థినులు, హుజురాబాద్ బాయ్స్ హైస్కూల్లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి సెపక్ తక్రా పోటీలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో శ్రీ చందన అండర్ 17 విభాగంలో హర్షిక ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ తెలిపారు.అదే విధంగా త్వరలో మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలో పాల్గొంటారని క్రీడాకారులని పాఠశాల ప్రిన్సిపాల్ మోఈజ్ బేగ్,వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, సెపక్ తక్రా కన్వీనర్ కుమార్,ఉపాధ్యాయులు అభినందించారు.

## వైన్ షాప్‌కు అనుమతి ఇవ్వొద్దని రెవెన్యూ,ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్ కార్నర్ నుండి అంబేద్కర్ విగ్రహం కు వెళ్లేదారిలో నూతనంగా వైన్ షాప్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని వారికి అనుమతి ఇవ్వొద్దని రెవెన్యూ ఎక్సైజ్ శాఖ అధికారులకు మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు చర్చ మండల సభ్యులు వినతి పత్రం సమర్పించారు. అక్కడ పాలకేంద్రం,రైతు చర్చ మండలి,మహిళల బీడీ కారా?నా ఉంది.. నిత్యం రైతు చర్చ మండలిలో వివాహాలు,శుభకార్యాలు జరుగుతాయని, పక్కనే మహిళల బీడీ కార్ఖానా ఉందని వైన్ షాప్‌తో తమకు ఇబ్బందులు ఎదురవుతాయని దాని ముందు ఎలాంటి పర్మిషన్ ఇవ్వద్దని పేర్కొంటూ రైతు చర్చ మండలి ఆధ్వర్యంలో మంగళవారం వారు ఎక్సైజ్ ఆఫీస్, తాసిల్దార్ ఆఫీస్ కు వెళ్లి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు చర్చ మండల సభ్యులు పాల్గొన్నారు.

## గృహప్రవేశాలకు ఇందిరమ్మ ఇండ్లు రెడీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 04 :** తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట, అంకిరెడ్డిపల్లె, అంకుసాపూర్, కస్బే కట్కూర్,మండేపల్లి గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం చేసుకోవడానికి లబ్ధిదారులు సిద్ధమయ్యారు. ఈ నెల 6వ తేదీనా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో నమూనా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పరిశీలించారు. నిరుపేదల స్వంతింటి కల సాకారం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోని ప్రవీణ్ అన్నారు. గూడు లేని నిరుపేదలు ఎవ్వరు ఉండకూడదన్నదే ఇందిరమ్మ ప్రజా పాలన ఉద్దేశ్యమంటూ ఆయన అన్నారు.

# అమెరికాలో కట్టిపడేస్తున్న "చెంచులక్ష్మి" నృత్య నాటిక ప్రదర్శనలు

**-విద్యాసేవ కోసం సంస్కృతి ఉత్సవం నిర్వహణ**
**-హృదయాలను హత్తుకుంటున్న "చెంచు లక్ష్మి" ప్రదర్శనలు**






**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

అమెరికాలో ఆయా ప్రాంతాల్లో "నటరాజ నాట్యాంజలి కుచిపూడి డాన్స్ అకాడమీ" ప్రదర్శిస్తున్న "చెంచు లక్ష్మి" నృత్య నాటిక, కళా పరిమళాలను, కాంతులను విరజిమ్ముతూ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. ఇటీవలే జార్జియా రాష్ట్రం పరిధిలోని కమ్మింగ్ నగరం ఫోకల్ సెంటర్‌లో జరిగిన "చెంచులక్ష్మి" ప్రదర్శన అందరినీ కట్టిపడేసింది. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ సౌత్ ఫోర్సిత్ కౌంటీ తోడ్పాటు అందించింది. కళను విద్యాసేవతో సమ్మిళితం చేయాలనే సత్సంకల్పంలో "చెంచులక్ష్మి" ప్రదర్శన అమెరికాలో నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనతో సమీకరించిన నిధులను ఫోర్సిత్ కౌంటీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కు అందజేశారు. చెంచులక్ష్మి ప్రదర్శనతో సేకరించిన ఫండ్ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందనే ఉద్దేశం ఈ ప్రదర్శన వెనుక ఉంది. "విద్య భవిష్యత్తును చూపుతుంది" అనే ఉద్దేశంతో జరుగుతున్న చెంచులక్ష్మి ప్రదర్శనలకు విశేష జనాదరణ అమెరికాలో లభిస్తోంది.

**జార్జియాలో ఆకట్టుకున్న ప్రదర్శన**

అక్టోబర్ 5 న జార్జియా రాష్ట్రం పరిధిలోని కమ్మింగ్ నగరంలోని ఫోకల్ సెంటర్ లో జరిగిన "చెంచులక్ష్మి" ప్రదర్శన కు భారత సంతతి ప్రజలతో పాటు అమెరికన్ ప్రభుత్వ అధికారులు కూడా హాజరయ్యారు. రాన్ ఫ్రీమన్ (షెరీఫ్), సొలిసిటర్ జనరల్ విలియం ఫించ్, బోర్డ్ ఆఫ్ కమిషనర్స్ చైర్మన్ ఆల్ఫ్రెడ్ జాన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ మైఖేల్ బారన్, రోటరీ క్లబ్ డైరెక్టర్ రినీ వెల్చ్, హెచ్ సి రోబోటిక్స్ డైమండ్ స్పాన్సర్ కళ్యాణి చుండి, అష్యూర్ గురు సి ఈ ఓ భారత్ గోవింద,నటరాజ నట్యాంజలి ప్రతినిధి నీలిమ గడ్డమనుగు, జోనింగ్ చైర్మన్ శ్రీరామ్ రొయ్యాల ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**"చెంచు లక్ష్మి" - ఒక ప్రేమ, ఆధ్యాత్మిక, ప్రకృతి గాథ**

చెంచులక్ష్మి నృత్యరూపకం ఇలవేల్పు నరసింహ స్వామి, లక్ష్మి దేవి వృత్తాంతమే. ఇది అడవిలో పుట్టిన చెంచు లక్ష్మి ఆధ్యాత్మిక, ప్రేమగాథ. నల్లమల అడవుల సౌందర్యం, మనసుని తాకే సంగీతం, భక్తి పుష్టితో నిండిన నాట్యరూపాలు అన్నీ కలగలసిన ఆ అద్భుత నాటికగా, నృత్యప్రదర్శనగా దీన్ని తీర్చిదిద్దారు. కళ్ళకు కట్టినట్లుగా తీర్చిదిద్దారు. నీలిమ గడ్డమనుగు అద్భుత దర్శకత్వంలో కళాకారులు నృత్యం, భావం, సంగీతం, కవిత్వం అన్నింటినీ మేళవించారు. తాళం, లయ, అభినయంతో సభికులను ఆకట్టుకుంది. ప్రదర్శన జరుగుతున్నం తసేపు అందరూ తమనుతాము మైమర చిపోయి తన్మయత్వానికి లోనయ్యారు. ఈ వేడుకకు 500 మందికి పైగా కళాభిమానులు,ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రతినిధులు టాడ్ జోన్స్,కార్టర్ బారెట్ ప్రత్యేక అతిథులు గా హాజరయ్యారు.

**కళా ప్రదర్శనతో విద్యకు చేయూత**

చెంచులక్ష్మి నృత్య నాటిక కార్యక్రమ నిర్వాహకుడు శ్రీరామ్ రొయ్యాల మాట్లాడుతూ..సంస్కృతి మనసులను కలుపుతుంది. కళ ద్వారా విద్య, సమాజ సేవ చేయగలగడం అనేది భక్తితో నిండిన ఆనందం అని అన్నారు. రాష్ట్ర ప్రతినిధి టాడ్ జోన్స్ మాట్లాడుతూ..భిన్నత్వంలో ఏకత్వానికి కారణం..ఇలాంటి కార్యక్రమాలే..ఈ ప్రదర్శనే దానికి సజీవ సాక్ష్యం అని అన్నారు. కళ కూడా ఒక భాషే..విద్య కాంతి లాంటిది..వెలుగు చూపుతుంది.. ఈ రెండూ కలిసినప్పుడు సమాజం వెలిగిపోతుంది అని మరో రాష్ట్ర ప్రతినిధి కార్టర్ బారెట్ అన్నారు. ఇదిలాఉంటే.. అమెరికాలో చెంచులక్ష్మి అందరిని సంస్కృతీ సంప్రదాయాలను, ఆధ్యాత్మికతను తెలిపే విధంగా ఉందని పలువురు ప్రశంసించారు. ఇలాంటి ప్రదర్శనలు మరిన్ని చేయాలని, తద్వారా నేటి తరానికి, రాబోయే తరాలకు మన సంస్కృతిని, ఇతిహాసాలు అందించాలనే అభిప్రాయం అందరూ వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రదర్శనలో హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పత్తి వాసుదేవారెడ్డి కుమార్తె గాడిపల్లి సాయిలీల కుమార్తె తొమ్మిదేళ్ళ అన్విత కూడా ఈ ప్రదర్శన లో భాగస్వామ్యం పంచుకోవడం గమనార్హం. ప్రదర్శన నిర్వాహకులను, సహకరించిన వారిని, కళాకారులను పలువురు అభినందిస్తున్నారు.

# సింగరేణి కళారత్నం రాధాకృష్ణకు ఘన సత్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** 2026 ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి క్రీడా, కళాకారుడు ఆర్జి-3 ఏరియా ఓసిపి-1 కన్వేయర్ ఆపరేటర్ కొండ్ర రాధాకృష్ణ ను మంగళవారం ఘనంగా సన్మానిం చారు. మంచిర్యాల జిల్లా మందమర్రి సిఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా పలు ఏరియాల నుండి హాజరైన కళాకారులు రాధాకృష్ణను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణ ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడా,కళాకారుడని, 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగం లో చేరినప్పటి నుండి కళలలో రాణిస్తూనే క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ క్రీడాకారుడిగా రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని పలు పతకాలు సాధించాడన్నారు. కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో లలిత గీతాలు, గజల్ గాయకుడిగా పాల్గొని పలు పతకాలు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పేరుతో ఒక మంచి కళాకారుడు దూరమవు తున్నా..ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కళాకారులు చంద్రపాల్, బత్తుల రమేష్, అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్, సంగ రాజ సమ్మయ్య,వాసాల రమేష్, తాళ్లపల్లి నారాయణ,అడిచర్ల శ్రీనివాస్, కుమారస్వామి,ఓదెలు,కాసిపాక రాజమౌళి, అంజన్న, రాయమల్లు, కట్ట రాజు, మల్లి, సిరిపురం శ్రీనివాస్, మేడ మల్లేష్, దేవయ్య తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఓసిపి-1లో ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన ఎన్.రాధాకృష్ణ మందమర్రి ఏరియా జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఐఎన్టీయూసీ, రెసిడెన్షియల్ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, ఆర్జి-3, ఏపీఏ రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, అడ్రియాల ప్రాజెక్టు మైన్స్ కమిటీ మెంబర్ తిప్పని ఓదెలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాధాకృష్ణ పోటీలలో ఆలపించిన లలితగీతం, గజల్ ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

# విద్యార్థుల్లో పట్టుదల ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** ప్రతి విద్యార్థులో పట్టుదల ఉన్నప్పుడే అతను ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తాడని ప్రముఖ మోటివేటర్ శ్రీకాకుళంకు చెందిన నిష్ఠల నరసింహమూర్తి అన్నారు. మంగళవారం మంథని శ్రీ సీతారామ సేవ సదన్ వారి సౌజన్యంతో రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. సంకల్ప బలం ఉంటే ఎంతటి కఠినమైన దాన్ని కూడా అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో పట్టుదల ఉంటే సాధించ లేనిది ఏది లేదని పేర్కొన్నారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శకుంతలా దేవి జనసేన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ రామకృష్ణరావు పద్మజ సంపత్ కుమార్ గీతారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. సీత రామ సదన్ వారు గణపతి శాండిల్య పద్మావతి పాల్గొన్నారు.

## ఈత పోటీలలో సత్తా చాటిన కమాన్‌పూర్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 4 :** కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఈత పోటీల్లో తమ సత్తాను చాటారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక కొరకు గోదావరిఖనిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఈత(స్విమ్మింగ్) పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ విద్యార్థిని, విద్యార్థులు వి సాయి చరణ్, శ్రీ వాత్సవ, డి, అభి, పి విక్రమ్, పి అనన్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.. మరియు, రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్, డోర్నకల్ లో జరిగిన పోటీలలో జడ్పిహెచ్ఎస్ కమాన్ పూర్ విద్యార్థి టి.బ్రహ్మ సుధీర్ పాల్గొన్నారు.. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అయిన ఇల్లందుల విజయ్ కుమార్ మరియు పాఠశాల బృందం అభినందించారు. ఈ విజయం కొరకు విశేషంగా కృషి చేసిన పాఠశాల పిడి బండి రేణుక ని ప్రత్యేకంగా అభినందించారు.

## కోట కుమార్‌కు జాతీయ అవార్డు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 4 :** పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని కి చెందిన కోట కుమార్ కు జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. వ్యాపార రంగం తోపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినటువంటి కేకే క్యాపిటల్ చైర్మన్ కోట కుమార్ భారతీయ స్ఫూర్తి సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి. ప్రజాసేవకు అంకితమైన వారిని గుర్తించి వారిలో స్ఫూర్తినింపడానికి అవార్డులో అందజేయడం జరుగుతుందని. డాక్టర్ లయన్ ఆకుల రమేష్ తెలిపారు. అందులో భాగంగానే గత దశాబ్ద కాలం పేద పిల్లలను చదివించడం..చాలామంది ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం..చాలామంది ఎదగడానికి తోడ్పాటును అందించిన కేకే క్యాపిటల్స్ చైర్మన్ కోట కుమార్ కు సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య అభినందనలు తెలియజేశారు.

## పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 4 :** రామగుండం-3 ఏరియా లోని ఓ.సి. పి-2 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ కార్యాలయానికి పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సి.హెచ్.వెంకటరమణ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, వివిధ విభాగాల అధిపతులు మంగళవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, మురళికృష్ణా, రాజేంద్ర కుమార్, సి. జె.సురేఖ, సుదర్శనం, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ బలోపేతం లక్ష్యంగా ముందుకు సాగాలి

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**




**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** ఓటు చోరీతో ఓటర్ల ఓట్లను కేంద్రంలో ఉన్న బిజెపి హరించిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ సాధారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ, స్టేట్ జెనరల్ సెక్రెటరీ వెంకట సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సందర్భం గా జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యక్ర మాల అమలుతో పాటు ఇటీవల ఓటు చోరీ సంతకాల సేకరణ విజయవంతం పట్ల అభినందించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఓటు చోరీ పై సంతకాల సేకరణకు జిల్లాలో విశేష స్పందన వచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రజాస్వామ్యంను దుర్వినియోగం చేసిందని, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓటు చోరీ పై ఆధారాలు సేకరించి బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకపోవడం విచారకరం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వం లను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి ప్రజాస్వామ్యంను అపహాస్యం చేసిందని తెలిపారు. ఎలక్షన్‌ల నిర్వహణ పై అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తు న్నామని, తీర్పు రాగానే ఎన్నికల నిర్వహనను ప్రభుత్వం నిర్వహిస్తుంద న్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా ముందు కు సాగలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నమ్మన్నారు. ఈ సమావేశంలో నాయకురాళ్లలు అల్లాల సరిత, పులి సునీత, హనుమండ్ల జయశ్రీ, సౌజన్య, హరిత లతో పాటు మహిళా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# బహరేన్‌లో ఐదేళ్లుగా గల్ఫ్ కార్మికుడి మృతదేహం

**-బహరేన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతుని భార్య అఫిడవిట్ సమర్పణ**

**-సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందగా, ఆయన మృతదేహం అక్కడి అతిశీతల శవాగారంలో ఇప్పటి వరకు నిల్వ ఉంది. మృతదేహాన్ని భారతదేశానికి తరలించడం సాంకేతిక కారణాల వల్ల సాధ్యం కాదని బహరేన్ లోని భారత రాయబార కార్యాలయం స్పష్టంచేసింది. దీంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) పై సంతకం చేశారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యాలయాన్ని సందర్శించి, మృతుని సోదరుడు ధర్మపురి ఆనంద్ తో కలిసి అఫిడవిట్ పత్రాన్ని ప్రజావాణి ఇన్‌చార్జి డా. జి. చిన్నారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లా డుతూ బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయంతో తెలంగాణ ప్రభుత్వం సమన్వయం చేసుకొని, అక్కడే సాంప్రదా యబద్ధంగా అంత్య క్రియలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాన న్నారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్‌కి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, బహరేన్ లోని సామాజిక కార్యకర్తలు డి.వి.శివ కుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తూ, అంత్యక్రియలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

# విఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పూర్వ విఆర్ఎల వినతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 4 :** తెలంగాణ రాష్ట్రంలో విఆరీ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం పూర్వ విఆర్ఎలు మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అంటే రెవెన్యూ అధికార యంత్రాంగమని, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు ఆకాల వర్గాలతోని పంటలు నేలకొరిగిపోవడం తుఫాన్ ప్రభావితంతో గ్రామీణ ప్రాంత ఇబ్బందులు గురవుతున్న క్రమంలో గ్రామ ప్రజలను ఆదుకోవడానికి అండగా ఉండవలసింది రెవెన్యూ యంత్రాంగమన్నారు. రెవెన్యూ వ్యవస్థలో విఆర్వోలను గత ప్రభుత్వం వివిధ శాఖలకు బదిలీ చేసి, 61ఏళ్ల లోపు ఉన్న వారిని వివిధ శాఖల్లో నియమిం చిందన్నారు. విఆర్ఏ వ్యవస్థపై ఏలాంటి నిర్ణయం తీసుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విఆర్వో వ్యవస్థను పునరుద్ధరించడానికి చర్యలు చేపడుతున్న క్రమంలో విఆరి వ్యవస్థను కూడా పునరుద్ధరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# అలుగునూరులో ఘనంగా సధ్వజ నవగ్రహ లక్ష్మీ గణపతి మహోత్సవం



**-నవంబర్ 5 నుండి 8వరకు ప్రతిష్ఠా మహోత్సవాలు**

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ అక్టోబర్ 04 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ మానేరు నది తీరంలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో నవంబర్ 5 నుంచి 8 వరకు సధ్వజ నవగ్రహ లక్ష్మీ గణపతి ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని వేద పండితుడు అభినవశుక పురాణ వాచస్పతి బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారి ఆధ్వర్యంలో, గ్రామ పురోహితు లు శంతన్ శర్మ, పిప్పలపెల్లి వేణు గోపాల్ శర్మలతో కలిసి పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కంది అశోక్ రెడ్డి తెలుపుతూ భక్తులను అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** జగిత్యాల పట్టణానికి చెందిన వర రమేష్ ధర్మపత్ని మార వసంతలు చిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. రమేష్ గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గలేదని హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో చికిత్సకు చేయూత నివ్వమని అడగగా ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా సేకరించిన రూ.47,969లను జగిత్యాల జిల్లా కేంద్రంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఏఎస్ఐ శ్రీనివాస్ చేస్తున్న మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సిహెచ్. సతీష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 4 :** ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డిఆర్ డిఓ పిడీ రఘువరన్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగవారం ముత్యాంపేట, రాఘవపేట, సిరిపూర్, మొగిలిపేట, ఓబులాపుర్, వాల్గొండా, కూస్తాపూర్, రత్నపూర్, వెంకటరావుపెట, గొర్రెపెల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుష్పలత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపధ్యక్షుడు గాజుల గంగాధర్, ఐకెపి సీసీలు, లక్ష్మిరాజం, శ్రీనివాస్, స్రవంతి, పుష్ప, నాయకులు సోమా నాగార్జున్ రెడ్డీ, నత్తి రాము, పంచాయతి సెక్రటరీలు రవీందర్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 4 :** ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల యాజమాన్య సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో భాగంగా రెండవ రోజున మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల జాప్యంపై ప్రైవేటు కళాశాల యాజమాన్య సమాఖ్య పిలుపు మేరకు జిల్లాకు చెందిన కళాశాల యజమానులు జగిత్యాల తహశీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని నిరసన తెలియచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కళాశాల యజమానులతో పాటు అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం

**-ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం**
**-స్టార్టప్స్‌కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి**
**-క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 4 :** ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ %- % క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారంనైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్- 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

### శాతవాహన రాజధాని,శ్రీ కోటేశ్వరస్వామి

# శైవ క్షేత్ర అభివృద్ధిపై పట్టింపేది?

**-తెలంగాణకే తలమాణికం, తెలుగు జాతి పుట్టిల్లు, "కోటిలింగాల" పర్యాటకరంగ అభివృద్ధి కలేనా?**
**-రాష్ట్ర మంత్రి అడ్లూరి చర్యలు చేపట్టాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 4 :** తెలంగాణరాష్ట్రానికే తలమాణి క మైన, తెలుగుజాతి పుట్టిల్లు శాతవాహనుల తొలి రాజధాని, శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి శైవ క్షేత్రం, పవిత్ర గోదావరి తీరం, చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలిం గాల ప్రాంతంపట్ల ప్రభుత్వం,ప్రజా ప్రతి నిధులు నిర్లక్ష్యం చేయడం విచారకరం .ఈ ప్రాంతచారిత్రక వైభవాన్ని బావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యతను ఈ ప్రాంత ప్రజా ప్రతినిధు లు పట్టించుకోక పోవడం పట్ల చరిత్ర కారులుఆవేదనవ్యక్తం చేస్తున్నారు. శాతవాహనుల పాలనలో కోటిలింగాల గోదావరి తీరం నుండి విదేశాలకు రవాణా సౌఖర్యం ఉండేదంటే ఈ ప్రాంతానికి ఎంత ప్రాముఖ్యత ఉండేదో అర్థం చేసుకోవచ్చు. కోటిలింగాలను రాజధానిగా చేసుకొని శాతవాహన మొదటి రాజు శ్రీముఖుడు పరిపాలించి న విషయం పురావస్తు శాఖ వారు నిర్ధారించి 40 ఏళ్ళు గడిచినా ఈ చారిత్రక వైభవం నేటికీ బావితరాలకు అందక పోగా మట్టిక్రిందే శాతవాహన కోట చారిత్రక ఆనవాళ్లు శిథిల మై పోతుండడం శోచనీయం.కోటిలింగాల చుట్టుపక్కల తెలుగుజాతి ఖ్యాతిని చాటే శాతవాహహన,బౌద్ధ శాషనాలు, చారిత్రక ఆనవాళ్లు ప్రభుత్వం, పురావస్తు శాఖ, ప్రజాప్రతినిధు లు పట్టించుకోక పోవడంతో చరిత్ర కనుమరుగయ్యేపరిస్థితి,శాతకర్ణి పుట్టిననేల కోటిలింగాల నుమనం పట్టించుకోవడంలేదు, కానిఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మన తర్వాత రాజులు పాలించి న శాతవాహన ప్రాంతం అమరా వతిని రాష్ట్ర రాజధానిగా చేసి చరిత్రను చాటుకుంటున్నారు. ఇంతటి ప్రాచీనచరిత్ర తోపాటు పార్వతి కోటేశ్వ రస్వామి శైవ క్షేత్రం కలిగివున్నఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధికి నోచు కోక పోవడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్షమేనని చెప్పక తప్పదు, ఎందుకంటే ఈ ప్రాంత చారిత్రక వైభవాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోలేక పోవడం,సంబంధిత పురావస్తుశాఖ అధి కారుల నిర్లక్ష్యం,కారణాలుగా చెప్పక తప్పదు.శాతవాహన రాజదాని కోటిలింగాల ధర్మపురి శాసనసభ నియోజకవర్గంలో ఉండడంతో, తెలుగు జాతి, తెలుగుబాష పుట్టిల్లు,శాతవా హన రాజధాని కోటిలింగాల చరిత్రక వైభవం బావితరాలకు అందించేందుకు ఈ ప్రాంత ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి అడ్లూరి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.ఆధ్యాత్మికంగా కోటేశ్వరస్వామి క్షేత్రం,గోదావరి తీరాన్ని అన్ని హంగుల తోపాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని కోటిలింగాల శాతవాహన రాజధాని చారిత్రక వైభవం నలుమూ లాల చాటే విదంగాపురావస్తు శాఖతో పాటు, ప్రభుత్వంతో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ వెంటనే చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత చారిత్రక అభిమానులు కోరుతున్నారు.



# చౌలమద్ది పశువైద్య కేంద్రం తనిఖీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్,నవంబర్ 4 :** మెట్ పల్లి మండల చౌలమద్ది ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా పశు వైద్య,సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ ఆకస్మిక తనిఖీ జరిపారు.ఈ తనిఖీలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వివరాల గురించి టీకాలకు సంబందించి ఆన్లైన్ అప్లోడింగ్ వివరాలును తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో మెరుగైన పశువైద్య సేవలు అలాగే పశువైద్య కేంద్రం ఆవరణ పరిశుభ్రతను చూసి డా ప్రకాష్ అభినందించి అనంతరం పశువైద్య ఆవరణలో మొక్కలు నాటరూ.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా,కొమ్మెర మనీషా పటేల్, పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి, ఖాజా, ఆఫీసు సబర్డినేట్ చిరంజన్ దిలీప్ ఉన్నారు.

# వైభవంగా తులసీ కృష్ణుల కళ్యాణం



**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి తులసీ కృష్ణుల కళ్యాణ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. కృష్ణునితో తులసికి అయ్యే దివ్య వివాహ పర్వం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రధానంగా క్షీరాబ్ది శయనుడైన విష్ణువు కార్తీక శుద్ధ ద్వాదశినాడు లక్ష్మి, బ్రహ్మ మొదలగు వారితో కూడి తులసి బృందావనికి వస్తాడని, ఆ రాక క్రమంలో, పంచ పర్వాలలో భాగంగా రాత్రి విష్ణువును పూజించి, దానాలు ముఖ్యంగా దీప దానం చేసి, తులసి కళ్యాణం చేయాలని పురాణాలు చెపుతున్నాయి. కార్తీక శుద్ధ ఏకాదశి మొదలు ఐదు రోజులలో కుల, దేశాచారాలను బట్టి తులసి వివాహం చేయాలని సూచించ బడింది. ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి సాంప్రదాయాచరణలో భాగంగా తులసీ కళ్యాణ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. కార్తీక మాసంలో దేవస్థానం పక్షాన పక్షం రోజులు నిర్వహించే గోదావరీ పూజ, కార్తీక దీపాలను వదిలిపట్టే కార్యక్రమం ముగిసాక, వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో గోదావరినుండి తిరిగివచ్చిన అనంతరం, దేవస్థాన అంతర్గత శ్రీవేణుగోపాల ఆలయ సమీపస్థ శేషప్ప కళా వేదిక పై ముఖ్య అర్చకులు శ్రీనివాసాచార్య, నంబి అరుణ్, మధుసూదనాచార్య,విజయ్, మోహన్, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ,సంపత్ శర్మ, రాజగోపాల్ శర్మ, తదితరులు విదివిధాన వేదోక్త సనాతన సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణాన్ని నిర్వహించారు. పంచపర్వాలలో భాగంగా, వైకుంఠ చతుర్దశి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకుని, గోధూళి సముహూర్తంతో ప్రారంభించి, రాత్రివరకూ నిర్వహించిన తులసీ కల్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు భాగస్వాములైనారు. సత్యభామ, రుక్మిణీ సహిత కృష్ణ మూర్తి కల్యాణ మూర్తులను సుఖాసీనుల చేసి, మధ్య అంతరపటంగా శాలువా పట్టి, పసుపు, గుడ్డలు,గాజులు తదితర ఆభరణాలు కట్టి, మంగళాష్టకాలు చదివి, వివాహ తంతు జరిపించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తిరుపతి, గణేష్, తదితరులు, సిబ్బంది భక్తులకు వలసిన ఏర్పాట్లు చేశారు.

**శ్రీవేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానంలోని శ్రీవేణు గోపాల స్వామి ఆలయంలో మంగళ వారం ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి మొదలుకొని పౌర్ణమి వరకు పంచ పర్వాలలోని ఐదు రోజులలో తులసికి కృష్ణునితో వివాహం జరపడం సనాతర ఆచారం కాగా, ధర్మపురి క్షేత్రస్థ శ్రీవేణు గోపాలాలయంలో కార్తీక శుద్ధ చతుర్దశి (వైకుంఠ చతుర్దశి) సాయంత్రం కల్యాణం నిర్వహించడం సాంప్రదాయంగా ఉంది. కృష్ణునితో తులసికి అయ్యే వివాహం వివాహ రుతువును స్వాగతిస్తుంది. వివాహాలకు మాఘాది పంచకాలు తగినవి. తులసి వివాహ పర్వం కార్తీకంలో వస్తుంది. అంటే వివాహ రుతువుకు తులసి కృష్ణుల కళ్యాణం పురోగామి అన్నమాట. చతుర్దశి తిథి తులసీ కృష్ణుల వివాహం జరుగనున్న క్రమంలో ఆలయంలో ఈ సందర్భంగా అర్చకులు మధుసూధనాచార్య ప్రత్యేక పర్వదిన పూజలను నిర్వహించారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, పండితులు భక్తులు పాల్గొన్నారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**వైభవంగా వైకుంఠ చతుర్దశి వేడుకలు**

కార్తీక మాస పర్వదిన సందర్భంగా మంగళ వారం ధర్మపురి క్షేత్రం భక్తులతో కిటకిట లాడింది. పంచపర్వాల చతుర్ద దినాన విష్ణువు శంకరుని పూజించడానికి వైకుంఠాన్ని వీడి వెళ్ళడం జరిగిందన్న పురాణ కథనం ఆధారంగా, వైకుంఠ చతుర్దశిగా పిలువబడే కార్తీక శుద్ధ చతుర్దశిని పురస్కరించుకుని అశేష భక్తులు గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. అశేష భక్తులు గోదావరి మాతను అర్చించారు.నదీ పురోహితుల చే సంకల్పాలు, దానధర్మాలు ఆచరిం చారు.అనంతరం దేవస్థానానికి చేరుకుని,వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రత్యేకించి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అంతర్గత ఉసిరిక వృక్షం చుట్టూ సనాతన సంప్రదాయ ఆచరణలో భాగంగా మహిళలు ప్రదక్షిణలు ఆచరించి, కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొన రించారు. వత్తులను వెలిగించారు. దీప దానాలను చేసుకున్నారు. సాయంత్రం దేవస్థానం నుండి మంగళవాద్యాలతో గోదావరికి వెళ్ళి, హారతి కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు.